క్లుప్తంగా

రక్తదానం



నందిపేట్(ఆర్మూర్) : అయిలాపూర్‌లో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకుని రక్తదాన శిబిరంతో పాటు మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. 35 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి జ్ఞాపికలు అందజేశారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. రుధిర బ్లడ్ బ్యాంకు సిబ్బంది, పద్మశాలి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



మాక్లూర్: చిక్లీ గ్రామానికి చెందిన బోదాస్ మధులతకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.48 వేల చెక్కును ఆదివారం బీఆర్ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షుడు దీమేర శ్రీకాంత్ అందజేశారు. మధులత గతంలో అనారోగ్యం పాలై ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స తీసుకుని కోలుకుంది. సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా డబ్బులు మంజూరు అయ్యాయి. సంబంధిత చెక్కును ఆదివారం బీఆర్ఎస్ నాయకులు అందించారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన బుక లావణ్యకు కూడా రూ. 20 వేలు మంజూరు కావటంతో చెక్కును అందించారు. ఉపసర్పంచ్ గుండు రవి, భోజన్న, మైనార్టీ నాయకుడు షేర్‌ఖాన్, ఫరీద్‌లు పాల్గొన్నారు.

పరామర్శ



నవీపేట: నవీపేట మాజీ సర్పంచ్ తెడ్డు పోశెట్టి తల్లి ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావ్ ఆదివారం పరామర్శించారు. కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నవీపేట సొసైటీ వైస్ చైర్మన్ దొంత ప్రవీణ్, మాజీ ఎంపీపీ సూరిబాబు, బీఆర్ఎస్ నాయకులు సంజీవ్‌రావ్, పోతన్న, గంగాధర్, బబ్లూ పాల్గొన్నారు.

కొనసాగుతున్న న్యాయవాదుల దీక్షలు



బోధన్: బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ప్రకటించాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. ఆదివారం నాటికి న్యాయవాదుల దీక్షలు 35 వ రోజుకు చేరాయి. దీక్షలో న్యాయవాదులు కులకర్ణి దత్తాత్రిరావు, అర్జున్ రండార్‌లు కూర్చున్నారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగారెడ్డి, న్యాయవాది అడ్లూరి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఖాజా ఫయాజుద్దీన్‌లు పాల్గొన్నారు.

నాయకపోడు భవన నిర్మాణానికి భూమి పూజ

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్‌లో ఆదివారం ఆదివాసి నాయకపోడు సంఘ భవన నిర్మాణానికి సర్పంచ్ ఇందూర్ సాయన్న భూమిపూజ చేశారు. గ్రామంలో నాయకపోడు సంఘ భవన నిర్మాణానికి ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి రూ.5 లక్షల నిధులు మంజూరు చేశారు. దీంతో సర్పంచ్ భూమి పూజ చేశారు.

'చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి'

ఆర్మూర్: మహిళల రక్షణ కోసం చేసిన చట్టాలను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఏలేటి అన్నపూర్ణ డిమాండ్ చేశారు.ఆదివారం ఆమె సాక్షితో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో ఉన్న ఐఏ ఎస్ అధికారిణి స్మిత సబర్వాల్‌పై జరిగిన దాడిని ఆమె ఖండించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో అధికారిణిగా కొనసాగుతున్నప్పటికి పరిపాలనలో ఉన్న లోపాలను ఆమె బట్టబయలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఐఏఎ స్ అధికారిణికే రక్ష ణ కరువైనప్పుడు రాష్ట్రంలోని సాధారణ మహిళల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రాంనగర్‌లో పద్మశాలి సంఘం 5వ తర్ప రూపొందించిన 2023 సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తర్ప అధ్యక్షులు కట్కం నరేందర్, కార్యదర్శి బోగ గంగాధర్, కోశాధికారి పెంట పురుషోత్తం, పట్టణ సంఘం ప్రతినిధి ఆడెపు ప్రభాకర్, ఉపాధ్యక్షుడు గొరిటాల శ్రీనివాస్, సహాయకార్యదర్శులు గెంట్యాల గణేశ్, కొండ గంగాధర్, సాంస్కృతిక కార్యదర్శి సదామస్తుల సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి పట్వారి తులసి పాల్గొన్నారు.

అనాథ పిల్లలను ఆదుకోవాలి

- 2015లో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు
- ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు మహాజన సోషలిస్టు పార్టీ నేతల వినతి



ఆర్టీసీ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): అనాథ పిల్లల బాధ్యత పూర్తిగా ప్రభుత్వమే తీసుకుంటుందని 2015లో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు వారిని ఆదుకోవాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి గంధమాల నాగభూషణం మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను నగరశివారులోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అనేక మంది అనాథ పిల్లలు రోడ్లపై, ఆశ్రమాల్లో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతేడాది మంత్రి కేటీఆర్ నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. అనాథ పిల్లల హక్కుల సాధన కోసం ఉద్యమానికి సహకరించాలని, వారికి 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఆధార్‌కార్డు, స్మార్ట్‌కార్డులు, అనాథ మానసిక వికలాంగులకు పింఛన్లు ఇవ్వాలని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు శ్యామ్ మాదిగ, శ్రీరాములు, యమున, శ్రీనివాస్, సుధ, మనోహర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలి

సిరికొండ: తమకు డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని దుప్యా తండా గ్రామ పంచాయతీకి చెందిన గిరిజనులు ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు విన్నవించారు. జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యేను వారు ఆదివారం కలిసి వినతి పత్రం అందచేశారు. వారి వినతికి స్పందించిన ఎమ్మెల్యే తొందరల్లోనే ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకులు మదన్, మహేందర్, మోహన్, దేవేందర్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న తండావాసులు

వధూవరుల పరిచయ వేదిక అభినందనీయం

ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న నిర్వాహకులు

నిజామాబాద్‌నాగారం: మారుతున్న కాలానికి అనుగుణంగా వధూవరుల పరిచయ వేదికలు ఏర్పాటు చేయడం అభినందనీయమని నిజామాబాద్ అర్బన్ బిగాల గణేష్‌గుప్తా తెలిపారు. ఆదివారం నగరంలోని బీఎల్ఎన్‌గార్డెన్‌లో వాసవి యువజన సంఘం-17వ ఆర్య వైశ్య వధూవరుల పరిచయ వేదిక నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. మన అభిరుచులకు దగ్గ వధువు-వరుడు ఆర్య వైశ్య వధూవరుల పరిచయ వేదికలు మనకు పరిచయం చేస్తాయన్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా ఈ కార్యక్రమానికి రావడం ఆనందంగా ఉందన్నారు. వాసవీ మాత ఆశీర్వాదంతో వివాహాలు చేసుకొని ఆనందంగా ఉండాలని కోరారు.

మల్కాజ్‌గిరి ఎమ్మెల్యేకు సన్మానం



నిజామాబాద్‌నాగారం: మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావును నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా వారి నివాసంలో ఆదివారం ప్రత్యేకంగా సత్కరించారు. ఇందులో బిఆర్ఎస్ అభివృద్ధి గురించి చర్చించుకున్నారు.

ఎమ్మెల్సీ యాదవరెడ్డికి..



ఎమ్మెల్సీ యాదవరెడ్డిని సన్మానిస్తున్న శ్రీనివాస్

సిరికొండ: సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఒంటేరు యాదవరెడ్డిని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నారవోయి న.శ్రీనివాస్ సన్మానించారు. మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో ఆది వారం బంధువుల ఇంటికి వచ్చిన ఎమ్మెల్సీని శ్రీనివాస్ కలిసి అభినందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ వడియాల వెంకట నర్సింహారెడ్డి, వీరేందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, సత్యంరెడ్డి, బాగారెడ్డి, సతీష్ రెడ్డి,శేఖర్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

త్యాగరాజ ఆరాధన మ్యూజిక్‌లో జిల్లా విద్వాంసులు



నాదస్వరం వాయిస్తున్న విద్వాంసులు

నిజామాబాద్ సిటీ: హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన త్యాగరాజ ఆరాధన మ్యూజిక్ వేడుకల్లో జిల్లా విద్వంసులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన గురునాథ్ బృందం పాల్గొని సన్నాయి, వాయిద్యాలతో ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా బృందానికి కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

బ్రాహ్మణులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు



బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదికను ప్రారంభిస్తున్న సభ్యులు

నిజామాబాద్ సిటీ: బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదికలో 418 మంది రిజిస్ట్రేషన్లు చేసుకుని ఒక్కటయ్యేందుకు ముందుకువచ్చినట్లు ఇందూరు బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు అజయ్ సంగ్వాయ్ తెలిపారు. ఆదివారం నగరంలోని బస్వాగార్డెన్‌లో ఇందూరు బ్రాహ్మణ సేవా సంఘం , తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం, మహిళ బ్రాహ్మణ తదితర బ్రాహ్మణ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమం జరిగింది. ఈ పరిచయ వేదికలో 418 మంది వధూవరులు పెళ్లి సంబంధాల కోసం ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు అజయ్ సంగ్వాయ్ మాట్లాడుతూ.. బ్రాహ్మణులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉందని, నేటి కాలానికి అనుగుణంగా అభిరుచికి తగినట్లుగా గుణగణాలు కలిగి ఉన్నవారిని ఎంపిక చేసుకునే బాధ్యతను అందించటం కోసం వధూవరుల పరిచయ వేదిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్రలోని నాందేడ్, ధర్మాబాద్‌ల నుంచి వధూవరులు వచ్చారని తెలిపారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి వెంకట్రావ్ కులకర్ణి, ప్రచార కార్యదర్శి మిలింద్, యుగంధర్, మారుతి, సతీష్, ఉదయ్ జోషి, వినోద్ పట్వారీ, మహిళ మండలి సభ్యులు సురేఖ, మేఘ, తదితరులు పాల్గొన్నారు.

విశారదన్‌కు సంఘీభావ పాదయాత్ర



ధర్పల్లిలో పాదయాత్ర చేస్తున్న డీఎస్పీ నాయకులు

ధర్పల్లి: దళిత శక్తి ప్రోగ్రాం(డీఎస్పీ) వ్యవస్థాపక అధ్యక్షుడు విశారదన్ మహరాజ్, తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న 10 వేల కి.మీ స్వరాజ్య పాదయాత్ర 7 వేల కి.మీ పూర్తి చేసుకున్న సందర్భంగా ధర్పల్లి మండల డీఎస్పీ కమిటీ ఆధ్వర్యంలో 10 కి.మీల సంఘీభావ పాదయాత్రను ఆదివారం నిర్వహించారు. ఈ పాదయాత్ర మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం నుంచి గోవింద్‌పల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ మండల అధ్యక్షుడు ప్రశాంత్ మహారాజు మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ , ఎస్టీల సమస్యల పరిష్కారం కోసమే విశారదన్ మహారాజ్ పాదయాత్ర చేపట్టారని తెలిపారు. పాదయాత్రకు ప్రజలందరూ మద్దతు తెలిపి, విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ మండల నాయకులు విద్యాసాగర్, కిషన్, నవీన్, గంగాధర్, రఘు, నితిన్ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలపై నివేదిక ఇవ్వండి

- అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్

బోధన్‌టౌన్(బోధన్) : బోధన్ మున్సిపాలిటీలో జరుగుతున్న అవకతవకలపై దృష్టి సారించి నివేదికను అందించాలని ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ హైమద్‌లను ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆదేశించారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లతో సమీక్ష నిర్వహించారు. బల్దియాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పట్టణ ప్రగతిలో జరిగిన అభివృద్ధి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులు జరగకుండా పెండింగ్ ఎందుకు ఉన్నాయని, కారణాలు తెలియజేయాలని అధికారులకు సూచించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలన్నారు. సమీక్షా సమావేశంలో తహసీల్దార్ వరప్రసాద్, హౌసింగ్ ఏఈ నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్, ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ, కౌన్సిలర్‌లు దూప్‌సింగ్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీని విస్తరింపజేయాలి

- తెలంగాణ పథకాలను మహారాష్ట్ర సరిహద్దులో అమలు చేయాలి
- మల్కాజ్‌గిరి ఎమ్మెల్యేను కోరిన మహారాష్ట్రవాసులు

నవీపేట : మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో బీఆర్ఎస్ పార్టీని విస్తరింపజేయాలని సరిహద్దు ప్రాంతాలలోని 30 గ్రామాలకు చెందిన నాయకులు ఆదివారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావ్‌కు వినతి పత్రం సమర్పించారు. మండలంలోని జన్నెపల్లిలోని ఎమ్మెల్యే గెస్ట్ హౌజ్‌లో ఆయనను కలిసి తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థులను బరిలోకి దించాలని అధిక మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో అమలు చేస్తున్న పలు అభివృద్ధి పథకాలను అమలు చేయాలని కోరారు. సరిహద్దు ప్రాంతాల విజ్ఞాపనను సీఎం దృష్టికి తీసుకెళ్తానని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో సరిహద్దు ప్రాంతాల అభివృద్ధి కమిటీ చీఫ్ కన్వీనర్ గంగాధర్ ప్రచండ్, పలు గ్రామాల మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

ఇంటర్ మండల టాపర్‌కు సత్కారం



వెంకటేష్‌కు జ్ఞాపిక అందచేస్తున్న నర్సయ్య

సిరికొండ: ఇంటర్మీడియట్- 2022 విద్యా సంవత్సరంలో మండల టాపర్‌గా నిలిచిన చీమన్‌పల్లి గ్రామానికి చెందిన ఏనుగు వెంకటేష్‌ను సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సత్కరించారు. మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో వెంకటేష్‌కు రావుట్ల చిన్న నర్సయ్య స్మారక నగదు పురస్కారాన్ని ప్రిన్సిపాల్ నర్సయ్య ఆదివారం అందజేశారు. వెంకటేష్ స్థానిక కామధేను జూనియర్ కళాశాలలో చదివి 965/1000 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేశారు. ఉపాధ్యాయులు గంగారెడ్డి, లింగం, రాజేశ్వర్‌గౌడ్, రవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ద్వారకానగర్ @ బంగారం

- ఇందూర్‌లో కార్పొరేట్ దుకాణాలు
- వివిధ రకాల మోడల్స్‌తో మహిళలను ఆకట్టుకుంటున్న వైనం



ద్వారకానగర్‌లో వెలిసిన బంగారు దుకాణాలు

ఖలీల్‌వాడి: నిజామాబాద్‌లో కొన్ని గల్లీలకు కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. ఖలీల్‌వాడిలో ఎక్కువగా ఆస్పత్రులు ఉంటాయి. కుమార్‌గల్లీ మహిళలు ధరించే దుస్తులు లభించే ప్రాంతం. పూసలగల్లీ బట్టల దుకాణాలకు ప్రసిద్ధి. ఆటోనగర్ వాహనాల రిపేర్, సెకండ్ హ్యాండ్ వాహనాలు, వస్తువులకు ప్రత్యేకత ఉంది. దీంతో ఇప్పుడు దేవిరోడ్డులో ఉండే ద్వారకనగర్‌లో జువెల్లరీషాపులు వెలుస్తున్నాయి. మార్వాడీగల్లీ, కుమార్‌గల్లీలో స్థానికుల జువెల్లరీ షాపులు ఉన్నాయి. ఇందులో స్థానికులు బంగారం వ్యాపారం చేస్తున్నారు. నిజామాబాద్‌లో ఈ ప్రాంతం బంగారానికి ప్రసిద్ధి. ఇప్పుడు ద్వారకానగర్‌లో అంతర్జాతీయ స్థాయిలో బంగారు షాపులు వెలుస్తున్నాయి. ఇక్కడ ప్రజలు బంగారానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వడంతో బంగారం కొనుగోలు పెరగడంతో కార్పొరేట్ బంగారు షాపులు వెలుస్తున్నాయి. ఈ షాపుల్లో రకరకాల డిజైన్‌లతో బంగారు ఆభరణలు ఉండటంతో మహిళలను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి. ఇక్కడికి నిర్మల్, జగిత్యాల, కామారెడ్డి జిల్లాల నుంచి కొనుగోలు చేయడానికి వస్తున్నారు. ఇక్కడ సేల్స్ పెరిగిపోవడంతో అన్ని రకాల కార్పొరేట్ బంగారు దుకాణాలు క్యూ కడుతున్నాయి.

నేటి నుంచి ఆకృతిలో ప్రదర్శన మేళా

- కిసాన్ గ్రూప్ చైర్మన్ ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా



మాట్లాడుతున్న చైర్మన్ ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

సుభాష్‌నగర్: నగరంలో ఆకృతి షోరూమ్ ప్రారంభించి విజయవంతంగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 23, 24, 25వ తేదీల్లో షోరూమ్‌లో ప్రదర్శన మేళా నిర్వహిస్తున్నట్లు కిసాన్ గ్రూప్ చైర్మన్ ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, డైరెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం సంస్థ కార్యాలయంలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆకృతి అందరి ఫేవరేట్ షోరూం అని, ముఖ్యంగా మహిళామణులను విశేషంగా ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు. వినియోగదారుల ఆశీర్వాదంతో ఆకృతి షోరూం దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతోందని, రానున్న పెళ్లిళ్ల సీజన్, కాలానుగుణంగా వస్తున్న మార్పులు, నూతన ట్రెండ్‌తో చీరలను ముందుకు తీసుకొస్తున్నామని తెలిపారు. మాస్టర్ వీవర్ ద్వారా మహానగరాలకు దీటుగా మూడ్రోజుల పాటు ప్రదర్శన మేళా ఉంటుందని, కార్యక్రమానికి ప్రముఖ సినీనటి అనసూయ భరద్వాజ్ హాజరుకానున్నారని పేర్కొన్నారు. నేటి నుంచి ప్రారంభమయ్యే మాస్టర్ వీవర్ ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

అంబేడ్కరిస్ట్ గంగాధర్ సేవలు చిరస్మరణీయం



నివాళులు అర్పిస్తున్న సంఘాల నాయకులు

నిజామాబాద్‌నాగారం: ఉమ్మడి జిలాస్థాయిలో తొలితరం అంబేద్కర్ వాది, దళితరత్న సక్కి గంగాధర్ దళిత బహుజన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ అన్నారు. ఆదివారం నగరంలోని న్యూఅంబేద్కర్ భవనంలో అంబేద్కరిస్ట్ గంగాధర్ సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ప్రభాకర్, మోహన్, స్వప్న, పులిజైపాల్, ఎడ్లరాములు, గంగాధర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవం

నిజామాబాద్ సిటీ: విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం ఆధ్వర్యంలో సోమవారం విరాట్ వీర బ్రహ్మేంద్రస్వామి మాత గోవిందమాంబ సమేత కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి యాదోజు శ్రీనివాస్‌చారి ఆదివారం తెలిపారు. నగర శివారు న్యాల్‌కల్ రోడ్డు ఆర్ ఎస్ ఫంక్షన్‌హాల్‌లో సంఘం జిల్లా, నగర కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారిలు హాజరవుతారని తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,050	వెండి (కిలో)	71,000
22 క్యారెట్స్	53,510		- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	క్యాప్సికం	30	50
బెండకాయ	70	90	గాజరుగడ్డ	25	40
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	35	50	దోసకాయ	30	50
బీర్నీసుకాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	40	60	గోబిపువ్వు	20	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	45	60
పుదీనా	40	60			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్-1- వీరసింహారెడ్డి- 1.20,4.25,7.30 10.40

స్క్రీన్-2-వారసుడు- 1.10,7.30,10.40

స్క్రీన్-3- వాల్తేరు వీరయ్య -10.30,1.30 4.30,7.30,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1-వాల్తేరు వీరయ్య -12.30,3.10 7.30,10.50

స్క్రీన్-2-వాల్తేరు వీరయ్య-11.10,9.30

వారసుడు-2.30,6.00

స్క్రీన్-3-వారసుడు-11.40

వీరసింహారెడ్డి -3.10,6.40,10.10

స్క్రీన్-4- వీరసింహారెడ్డి -11.10

పుష్ ఇన్‌బో(ఇంగ్లీష్) 2డీ-2.40,8.25

వాల్తేరు వీరయ్య-5.05

వారసుడు -10.50

దేవి	వీరసింహారెడ్డి
నటరాజ్	ధమాకా
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	ధమాకా
విజయ్	వారసుడు